



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

శుక్రవారం 29 ఆగస్టు 2025 పేజీలు 8


వర్షాలు, వరదలపై

## అప్రమత్తంగా ఉన్నాం



- ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది సూచనలను పాటించండి
- కచ్చిత సమాచారానికి కమాండ్ కంట్రోల్ కేంద్రానికి కాల్ చేయొచ్చు
- 91549 70454 కంట్రోల్ రూమ్‌లో 24X7 సమన్వయ శాఖల సిబ్బంది
- కృష్ణానది, బుడమేరు, మున్నేరులో ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నాం : ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

2

వరదలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు

## సిద్ధంగా ఉన్నాం..

కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో వరదలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టి చాలా అప్రమత్తంగా ఉందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వెల్లడించారు.గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో జిల్లాలోని వరద పరిస్థితులపై మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రస్తుతం కృష్ణా నదిలో వరద ఉధృతి అధికంగా ఉందన్నారు.

మిగతా 2లో...

## సామాన్యుడు నుంచి ఒక సంస్థకు చైర్మన్‌గా నియామకం

- ముఖ్యమంత్రి ఆశయాల మేరకు శక్తి వంచన మేరకు పనిచేస్తా
- గత 5 సంవత్సరాలు ప్రజల కోసం అనేక పోరాటాలు చేస్తా
- ఆంధ్రప్రదేశ్ భవన, నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లిఖార్జునరావు (బాజ్జీ)



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** సామాన్యుడుగా ఉన్న నన్ను ముఖ్యమంత్రి ఎన్నో పదవులు ఇచ్చి ప్రోత్సహించారని ఆంధ్రప్రదేశ్ భవన, నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లిఖార్జునరావు (బాజ్జి) తెలిపారు. ఆంధ్రప్రదేశ్ భవన, నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్‌గా వలవల మల్లిఖార్జునరావు (బాజ్జి) గురువారం తాడేపల్లిలోని శ్రీనివాస కన్వెన్షన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం చైర్మన్ వలవల మల్లిఖార్జునరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ భవన, నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్‌గా నన్నునియామకం చేయడం సంతోషంగా ఉందని, అందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. నా సాయశక్తులా ఆ పదవికి వన్నె తెస్తానన్నారు.

మిగతా 2లో...



జిల్లాలో వస్తు సేవల పన్ను జీఎస్టీ వసూళ్లు

## సమన్వయంతో పటిష్టంగా చేపట్టాలి

కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో వస్తు సేవల పన్ను జీఎస్టీ వసూళ్లు సమన్వయంతో పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో వస్తు సేవల పన్ను వసూలు, అమలు తీరుతెన్నులపై సంబంధిత శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో వస్తు సేవల పన్నుకు సంబంధించి పెండింగ్లో ఉన్న ఆడిట్ పేరాల వివరాలను సంబంధిత ఆడిటర్ అధికారి వాణిజ్య పన్నుల శాఖ అధికారులకు అందజేయాలన్నారు.అసలు జీఎస్టీ వసూలు చేశారా లేదా, చేసి ఉంటే దాన్ని వాణిజ్య శాఖకు చెల్లించారా లేదా, ప్రతి పంచాయతీ, మండల పరిషత్తు, మునిసిపాలిటీల వారీగా వివరాలు అందించాలన్నారు. జిఎస్టి వసూళ్లపై ప్రతినెలా 10వ తేదీన నివేదిక అందజేయాలని, తద్వారా జిఎస్టి అమలును సజావుగా పర్యవేక్షించవచ్చన్నారు. పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, రహదారులు భవనాలు, జలవనరుల శాఖల పరిధిలో వివిధ రకాల పనులు చేస్తున్న కాంట్రాక్టర్ల వివరాలను కూడా వాణిజ్యశాఖ అధికారులకు పంపి జిఎస్టి వసూళ్లకు సహకారం అందించాలన్నారు. పన్ను ఎగవేతదారుల ఆధార నెంబర్లు, చిరునామాలు అధికారులు అందరికీ వాణిజ్య శాఖ అధికారులు పంపుతారని, వాటిని పరిశీలించి జిఎస్టి వసూళ్లకు సహకారం అందించాలన్నారు. పన్ను ఎగవేతదారుల ఆస్తులను గుర్తించి సంబంధిత వివరాలను జిల్లా రిజిస్ట్రార్ వాణిజ్య శాఖ అధికారులకు అందజేయాలన్నారు. పన్ను ఎగవేతదారుల వ్యవసాయ భూములను గుర్తించి వివరాలను, వాణిజ్యపరమైన విద్యుత్ కనెక్షన్లకు సంబంధించిన వివరాలను సంబంధిత ఈ- జిల్లా మేనేజర్, విద్యుత్ శాఖ అధికారులు వాణిజ్య శాఖ అధికారులకు అందజేయాలన్నారు.మరల సమావేశం వచ్చే సెప్టెంబర్ మాంసం 11న నిర్వహిస్తామని ఆలోగా అన్ని వివరాలు అందించాలన్నారు. ఈ సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ రాష్ట్ర సంయుక్త కమిషనర్ కల్పన,

మిగతా 2లో

## విజయవాడ ప్రీమియర్ లీగ్ టీ-20 మ్యాచ్‌ల నిర్వహణ తేదీల్లో మార్పు



- సెప్టెంబర్ 3 నుంచి క్వాలిఫైయర్ టోర్నమెంట్ ప్రారంభం
- ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో కేశినేని ఫౌండేషన్ ద్వారా విజయవాడ ప్రీమియర్ లీగ్
- క్వాలిఫైయర్ టోర్నమెంట్ కు క్రికెట్ క్రీడాకారులకు ఆహ్వానం
- రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ సెప్టెంబర్ 1

వివరాలు 2లో...




## వాడవాడలా ఘనంగా వినాయక చవితి వేడుకలు

- వివరాలు లోపలి పేజీల్లో...



(మొదటిపేజీ తరువాయి)

## జిల్లాలో వస్తు సేవల పన్ను జీఎస్టీ వసూళ్లు సమన్వయంతో పటిష్టంగా చేపట్టాలి

డిప్యూటీ కమిషనర్ రమా బాబు, సహాయ కమిషనర్ సౌమ్య, సిటిఓ జగదీష్ బాబు, డి ఐ సి జి ఎం ఆర్ వెంకటరావు, ఎన్టీఆర్ వైద్య సేవల సమన్వయ కర్త డాక్టర్ సతీష్, మచిలీపట్నం సహాయ మున్సిపల్ కమిషనర్ గోపాలరావు, గుడివాడ, తాడిగడప మునిసిపల్ కమిషనర్లు మనోహర్, నజీర్, డి.ఎస్.పి సిహెచ్ రాజా,సహాయ ఆడిటర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## విజయవాడ ప్రీమియర్ లీగ్ టీ-20 మ్యాచ్‌ల నిర్వహణ తేదీల్లో మార్పు

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో కేశినేని ఫౌండేషన్ ద్వారా నిర్వహించే విజయవాడ ప్రీమియర్ లీగ్ కు క్రికెట్ ప్లేయర్ ఎంపిక కోసం క్వాలిఫైయర్ టోర్నమెంట్ సెప్టెంబర్ 3వ తేదీ ప్రారంభం కానుంది. గతంలో రిజిస్ట్రేషన్ చివరి తేదీ ఆగస్ట్ 30గా, క్వాలిఫైయర్ టోర్నమెంట్ సెప్టెంబర్ 1 వ తేదీ నుంచి ప్రారంభమవుతందని ప్రకటించారు. అయితే క్రికెట్ ప్లేయర్స్ అభ్యర్ధన మేరకు రిజిస్ట్రేషన్ గడువు పొడిగించటం జరిగింది. ఈ మేరకు ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయం గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ టోర్నమెంట్ లో ఆడాలనుకునే క్రికెట్ క్రీడాకారులు వారి టీమ్ వివరాలను సెప్టెంబర్ 1 తేదీ లోపు అందించాలి. కృష్ణాజిల్లా క్రికెట్ అసోసియేషన్ నందు టీమ్ పేర్లు ఇతర వివరాలు నమోదు చేయించుకోవాలి. 17 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల మధ్య వున్న వారు మాత్రమే ఈ టోర్నమెంట్ లో పాల్గొనటానికి అర్హతగా నిర్ణయించారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొనే క్రికెట్ ప్లేయర్స్ ఆధార్ కార్డ్, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ లతో పాటు పాస్ పోర్ట్ సైజ్ పోటో సమర్పించాలి. విజయవాడ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, విజయవాడ రూరల్ మండలం, పెనమలూరు మండలానికి చెందిన వారు ఈ పోటీల్లో పాల్గొనవచ్చు.

## శామ్‌సంగ్ గెలాక్సీ సాధికారతతో ఏఐ డిజిటల్ నైపుణ్యాలపై ఉపాధ్యాయులకు శిక్షణ

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశపు అతిపెద్ద వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, ముంబైలో గెలాక్సీ సాధికారత కార్యక్రమాన్ని ప్రారంభించింది. కమ్యూనిటీ ఆధారిత ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల నిర్వాహకులు ఆధునిక డిజిటల్ సాధనాలు, బోధన పద్ధతుల్లో నైపుణ్యం పొందేలా చేసి, తరగతి గదులను మార్చడమే దీని లక్ష్యం. న్యూఢిల్లీలో విజయవంతంగా అమలైన తరువాత, ఇప్పటికే 250కి పైగా పాఠశాలలకు చేరుకొని, 2,700 మందికి పైగా ఉపాధ్యాయులను ధృవీకరించిన గెలాక్సీ సాధికారత కార్యక్రమం ఇప్పుడు ముంబై వరకు విస్తరించింది. భారతదేశ ఆర్థిక, విద్యా కేంద్రంలో ప్రారంభమైన ఈ విస్తరణ, దేశంలోని అభ్యాస పర్యావరణంపై శాశ్వత ప్రభావాన్ని సృష్టించాలనే శామ్‌సంగ్ దృష్టిని ప్రతిబింబిస్తుంది.

## సీఆర్ఐ పంప్స్‌కు రూ. 320 కోట్ల సోలార్ పంపింగ్ సిస్టమ్స్ ఆర్డర్



**విజయవాడ మేజర్ న్యూస్ :** పునరుత్పాదక ఇంధన జల పరిష్కారాల్లో అగ్రగామి అయిన సీఆర్ఐ పంప్స్ విభాగం సీఆర్ఐ సోలార్ మాగెల్ త్యాలా సౌర్ కృషి పంప్ పథకం కింద రూ. 320 కోట్ల విలువైన 3 హెచ్పీ, 5 హెచ్పీ, 7.5 హెచ్పీ సామర్థ్యాలతో కూడిన 10,714 ఆఫ్-గ్రిడ్ డీసీ సోలార్ ఫొటోవోల్టాయిక్ వాటర్ పంపింగ్ సిస్టమ్స్ డిజైన్, సరఫరా, ఇన్‌స్టాలేషన్, కమిషనింగ్ కోసం మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ నుంచి లెటర్ ఆఫ్ ఎంప్యానెల్‌మెంట్ పొందింది. కీలక మైలురాయి చేరుకున్న సందర్భంగా సీఆర్ఐ గ్రూప్ ఛైర్మన్ జి. సౌందరరాజన్ మాట్లాడుతూ, ఎంఎస్ఈడీసీఎల్ నుంచి ఎంప్యానెల్‌మెంట్ అనేది కేవలం ఒక వ్యాపార విజయం మాత్రమే కాదు.. ఇది భారతీయ రైతులకు శుభ్రమైన, విశ్వసనీయమైన, సుస్థిర జల పరిష్కారాలు అందించే సాధికారతలో ఒక కీలక అడుగు అని పేర్కొన్నారు. పునరుత్పాదక ఇంధన స్వీకరణను వేగవంతం చేస్తూ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు నమ్మకమైన నీటిపారుదల అందించడంలో మహారాష్ట్రకు సహకరించడం తమకు గర్వకారణం అని ఆయన తెలిపారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన

**నాగాయలంక ఆగస్టు 28 మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన జరిగిన నున్న వికాస్ కాలేజీలో సబ్ జూనియర్ సాఫ్ట్బాల్ ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో నాగాయలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫ్లస్ బాలికలు,8 మంది విద్యార్థులు తమ ప్రతిభతో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు అలపర్తి సత్యనారాయణ తెలియజేశారు మీరు సెప్టెంబర్ 21 22వ తేదీలలో విశాఖపట్నం జిల్లా వాల్తేరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపినారు ఎంపికైన విద్యార్థులు,8వ తరగతి చదువుతున్న సబ్బినేని.ఉస్మిత తొమ్మిదో తరగతి చదువుతున్న, పి. లీలాశ్రీ,జి.హాసిని పి.వల్లి శ్రీ, టి. తనూష ఎం.సిరి,ఎస్.మేఘన, ఎం.జ్యోతిరాణి అద్భుతమైన ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనందు న ఫిజికల్ డైరెక్టర్ గాజుల లక్ష్మీప్రసాద్ ఎస్ ఎం సి చైర్మన్ ఒక్కపట్ల.మారుతి అభినందనలు తెలిపినారు.

# వర్షాలు, వరదలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నాం

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 28, మేజర్ న్యూస్ :** జిల్లాలో వర్షాలు, వరదలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నామని.. కృష్ణానదితో పాటు బుడమేరు, మున్నేరులో ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ.. కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ (సీసీసీ) నుంచి జిల్లాలో వర్షాలు, వరదల పరిస్థితిని సమీక్షించారు. రెవెన్యూ, ఇరిగేషన్, వైద్య ఆరోగ్యం, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, అగ్నిమాపక, విద్యుత్ తదితర శాఖల అధికారులతో చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయం యూనిట్‌గా 24X7 ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు, వరద స్పందన బృందాలు క్రియాశీలంగా ఉన్నాయన్నారు. కృష్ణా వరద నీటికి సంబంధించి ఎప్పటికప్పుడు పరిస్థితిని పరీవాహక గ్రామాల ప్రజలకు తెలియజేస్తున్నట్లు తెలిపారు. దాదాపు 95 గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసినట్లు వెల్లడించారు. బ్యారేజీకి ఎగువ, దిగువ ప్రాంతాల ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నామన్నారు. ఎగువన కురిసిన వర్షాలతో కృష్ణానదిలో వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దన్నారు. ఇబ్రహీంపట్నం మండలం చినలంక, పెదలంకకు చెందిన కుటుంబాలు సురక్షితంగా ఉండేందుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా బుడమేరు, మున్నేరులో ప్రవాహాలను కూడా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని.. వెలగలేరు రెగ్యులేటర్ వద్ద ప్రత్యేక బృందాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతానికి ఈ వాగుల్లో ప్రవాహాలు సాధారణంగానే ఉన్నందున ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. విజయవాడ నగరంలో వర్షాలు కురిసే సమయంలో డ్రెయిన్ల నుండి వర్షపు నీటిని బయటకు పంపడానికి.. నీటిపారుదల శాఖతో సమన్వయంతో ఏలూరు, రైవస్ ప్రధాన కాలువల నీటి మట్టాన్ని తగ్గించడం జరుగుతోందని వివరించారు. కొండ ప్రాంతాల ప్రజలను



నగరపాలక సంస్థ సిబ్బంది సహాయంతో అప్రమత్తం చేశామని.. వర్షాలు పడే సమయంలో కొండ చరియలు విరిగి పడే ప్రమాదమున్నందున.. పునరావాస కేంద్రాలకు రావాలని, దాదాపు 32 పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించినట్లు వివరించారు. ముందు జాగ్రత్తగా తీసుకుంటున్న చర్యల్లో ప్రజలు.. అధికారులు, సిబ్బందికి సహకరించాలని, హెచ్చరికలను తేలిగ్గా తీసుకోవద్దని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

### 91549 70454తో కమాండ్ కంట్రోల్ కేంద్రం

వర్షాలు వరదల నేపథ్యంలో 91549 70454 నంబరుతో కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు చేశామని.. ఇందులో సమన్వయ శాఖల అధికారులు, సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఏ ప్రాంతంలో ఎంత వర్షపాతం నమోదైంది? వాగుల్లో ప్రవాహ పరిస్థితి ఎలా ఉంది? ఇలా వివిధ అంశాలను నిరంతరం సేకరిస్తున్నట్లు తెలిపారు. రియల్ టైమ్ సమాచారం అందుబాటులో ఉన్నందున ప్రజలు సమాచారం కోసమైనా, సహాయానికైనా కమాండ్ కంట్రోల్ కేంద్రానికి ఫోన్ చేయొచ్చని సూచించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అయితే జాగ్రత్తగా ఉండాలని, వదంతులను నమ్మవద్దని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.

# సామాన్యుడు నుంచి ఒక సంస్థకు చైర్మన్‌గా నియామకం

(మొదటిపేజీ తరువాయి)

కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం నా శక్తి వంచన లేకుండా పనిచేసి వారికి న్యాయం చేస్తానన్నారు. అంతేకాకుండా నాయకుడు పిలుపును అందుకుని పనిచేయడమే లక్ష్యంగా అలవాటు చేసుకున్నానన్నారు. నాకు పదవి రావడంలో నాకు అండగా ఉన్న నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాన న్నారు. తాడేపల్లిగూడెం కు చెందిన ప్రతి ఒక్కరూ నా వెంటే నిలవటం నేను ఎప్పటికీ మరువలేనన్నారు. నాకోసం తాడేపల్లిగూడెం నుంచి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. గత 5 సంవత్సరాలు తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేశామన్నారు. నేను చేసిన అన్ని పోరాటాల్లో నియోజకవర్గానికి చెందిన ప్రజలు నావెంటే నిలిచి నాతో కలిసి వచ్చారన్నారు.. ముందుగా స్టేజీ పై ఉన్న స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహానికి నాయకులు పుష్పాంజలి ఘటించారు. ఆంధ్రప్రదేశ్ భవన, నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ గా వలవల మల్లిఖార్జునరావు ఉదయం 11 గంటలకు చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేశారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ గత 5 సంవత్సరాల్లో ఎన్నో పోరాటాలు చేసిన వ్యక్తి వల వల మల్లిఖార్జునరావు అన్నారు. కూటమి పొత్తులో భాగంగా మల్లిఖార్జునరావు కు ఎమ్మెల్యే టికెట్ రాలేదని, దాని పర్యవసానంగానే ఇప్పుడు చైర్మన్ పదవి వచ్చిందన్నారు. కూటమి సభ్యుల్లో ఏమైనా సమస్యలు ఉంటే అందరూ కూర్చుని మాట్లాడుకుని పరష్కరించుకోవాలన్నారు. నా దృష్టికి వచ్చిన అన్ని సమస్యలు పరిష్కరిస్తున్నానన్నారు. ఆంధ్రప్రదేశ్ భవన, నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ గా వలవల మల్లిఖార్జునరావు ఇంకా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకుంటారని ఆశిస్తున్నానన్నారు. కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ కార్మిక శాఖలో 3 బోర్డులు ఉంటాయన్నారు. కార్మిక సమస్యలు మీద ఆ బోర్డుకు ఉన్న ప్రాముఖ్యత పై ఆలోచించి వలవల మల్లిఖార్జునరావుకు చైర్మన్ పదవిని అందించారన్నారు. గత ప్రభుత్వంలో ఈ బోర్డును విచ్ఛిన్నం చేశారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సరైన సంస్థకు చైర్మన్ గా మల్లిఖార్జునరావును నియమించారన్నారు. గత 5 సంవత్సరాలు చైర్మన్ వలవల మల్లిఖార్జునరావు ఎన్నో పోరాటాలు చేశారన్నారు. నియోజకవర్గంలో అన్న క్యాంటీన్లను రద్దు చేసినా ఈయన ఎంతో మంది సహకారంతో నిర్వహించారన్నారు. మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ ఒక మంచి నాయకుడుకి ఒక మంచి పదవి ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు అందించటం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా ఆ పిలుపును అందుకుని మల్లిఖార్జునరావు పనిచేశారన్నారు. మాజీ మంత్రి, శాసనసభ్యులు పితాని సత్యన్నారాయణ మాట్లాడుతూ కార్మికులకు సమస్యలు మీద పోరాటం చేయడంలో ఆయనకు ఆయనే చాటి అని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు, బడేటి రాధ (చంటి), ఆప్కో చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఎపి టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, తదితర నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# వరదలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం..

(మొదటిపేజీ తరువాయి)

గురువారం మధ్యాహ్నం 12:20 గంటలకు ప్రకాశం బ్యారేజీ నుండి కృష్ణా నదిలోకి 3.97 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం ఉండడంతో మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారన్నారు. ప్రస్తుతం 4.05 లక్షల క్యూసెక్కులకు వరద ప్రవాహం చేరుకుందన్నారు.జిల్లా యంత్రాంగం అంతా వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందని, సంబంధిత మండలాల అధికారులందరినీ అప్రమత్తం చేశామన్నారు. తొట్లవల్లేరు మండలంలో వరద ప్రవాహం ఎక్కువగా ఉండడంతో ఒక ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాన్ని పంపించవలసినదిగా కోరామన్నారు.జిల్లా కేంద్రమైన మచిలీపట్నం కలెక్టరేట్లో ఒక కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేశామని ఎవరైనా సరే సహాయక చర్యలకు కోసం 08672 252572 అనే నంబర్కు ఫోన్ చేయవచ్చన్నారు.బుడమేరు పరిధిలో కూడా కొంత వర్షపాతం నమోదు కావడంతో గత ఏడాది వచ్చిన బుడమేరు వరదల తాకిడికి గురైన ప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని ఆ ప్రాంత గ్రామస్తులను అప్రమత్తం చేశామన్నారు.సురక్షిత ప్రాంతాల్లో వరద సహాయక పునరావాస కేంద్రాలను కూడా ఏర్పాటు చేయించామని,వరద ఉధృతి మరింత పెరిగితే లంక గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారిని తరలించి ఎక్కడ ఉంచాలో ఆర్డీవోలకు సూచించామన్నారు.వరదల వలన ఇప్పటివరకు పంట నష్టం ఏమీ లేదన్నారు. లంక గ్రామాల్లో ముఖ్యంగా ఎడ్లంకలో వరద ప్రవాహం తీవ్రంగా ఉందన్నారు.గతంలో సంభవించిన వరదల కారణంగా ఎడ్లంక ప్రాంతంలో భూమి కోతకు గురవుతోందన్నారు. గురువారం రాష్ట్రస్థాయిలో సెంట్రల్ డిజైన్ కార్యాలయం నుండి ఒక బృందం వారు ఆ ప్రాంతాన్ని తనిఖీ చేశారని వారిచ్చే నివేదికకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. అనంతరం యూరియా సరఫరాపై మీడియా ప్రతినిధులు అడిగిన ఓ ప్రశ్నకు జిల్లా కలెక్టర్ సమాధానం చెబుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు యూరియాను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పిఎసిఎస్ ౧-ప్యాక్స్ ద్వారా రైతులకు పంపిణీ చేశామన్నారు. గత సంవత్సరంలో కంటే ఈ సంవత్సరం అధికంగా యూరియా సరఫరా చేశామన్నారు.అయితే కొన్ని అనివార్య కారణాల వలన కొందరు రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఈ సందర్భంగా రైతులకు విజ్ఞప్తి చేస్తున్నామని,రబి సీజనుకు యూరియా ప్రభుత్వం సరఫరా చేస్తుందో లేదో అనే అపోహతో కొంతమంది రైతులు ముందుగానే అధికంగా యూరియాను కొనుగోలు చేస్తున్నారన్నారు. మరి కొంతమంది వ్యవసాయేతర పనులకు యూరియాను దారి మళ్ళిస్తున్నారన్నారు. ఆ విధంగా పక్కదారి పట్టించే వారిపై చట్టరీత్యా కఠినమైన తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూరియా అధిక ధరలకు అమ్ముతున్నట్లు ఆరోపణలు ఉన్నాయని మీడియా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి మాట్లాడుతూ జిల్లాలో యూరియా సక్రమంగా పంపిణీ కోసం టాస్క్ ఫోర్స్ బృందాలను నియమించామని, అధిక ధరలకు అమ్మే ఆస్కారం లేకుండా అన్ని యూరియా డీలర్ల వద్ద టాస్క్ ఫోర్స్ బృందాల పర్యవేక్షణలో రైతులకు 45 కిలోల బస్తా 267 రూపాయలకే విక్రయిస్తున్నామన్నారు.

# విద్యుత్ భారాలను ప్రభుత్వం తగ్గించాలి




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** విద్యుత్ వినియోగదారులపై ప్రభుత్వం సర్దుబాటు చార్జీలు, అదనపులోడు పేరుతో అదనపు భారాల వసూలు నిలిపివేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు పేర్కొన్నారు.గురువారం మచిలీపట్నం నవకళా సెంటర్లో బషీరాబాగ్ విద్యుత్ ఉద్యమ అమరుల జ్ఞాపకార్థం ప్రతిజ్ఞ దినోత్సవం జరిపారు. మచిలీపట్నం వామపక్షాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా వైఎన్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను బిగించడం ద్వారా విద్యుత్ సంస్థలు కార్పొరేట్ సంస్థలకు లాభం చేస్తూ అదే సమయంలో సామాన్యుల పై అదనపు భారాలు వేస్తుందన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ను ప్రభుత్వం పూర్తిగా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. 2000 సంవత్సరం ఆగస్టు 28వ తేదీన బషీర్బాగ్ కాల్పుల్లో మరణించిన ఉద్యమ పోరాట యోధులను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. పేద ప్రజలను దోపిడికి గురి చేసే ప్రభుత్వ విధానాలను వామపక్షాలు ఐక్యమంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు.

సిపిఐ సీనియర్ జిల్లా నాయకులు మోదుముడి రామారావు మాట్లాడుతూ విద్యుత్తు పంపిణీ, నిర్వహణ వ్యవస్థలను ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు అప్పగించడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాల వల్ల వేలాదిమంది ఉద్యోగులు రోడ్డున పడుతున్నారన్నారు.స్మార్ట్ మీటర్లు బిగించడం వలన ప్రస్తుతం మీటర్లు రీడింగ్ తీస్తూ ఉపాధి పొందుతున్న వాళ్లందరూ ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాల్సిన దుస్థితి ఎదురవుతుందన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ మాట్లాడుతూ ప్రభుత్వాలు స్మార్ట్ గా విద్యుత్ వినియోగదారులను దోచుకోవడానికి పరోక్షంగా చార్జీలు పెంచుతున్నాయని విమర్శించారు.సిపిఎం మచిలీపట్నం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీల పెంపు ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అమరులైన కమ్యూనిస్టు కార్యకర్తల త్యాగాలు, ప్రజా ఉద్యమాలకు ఊపిరి కావాలని పిలుపునిచ్చారు. పార్టీజిల్లా కమిటీ సభ్యులు సీ హెచ్ రాజేష్,నగర కమిటీ సభ్యులు సీ హెచ్ జయ రావు, టి. చంద్రపాల్,సిపిఎం సినియర్నాయకులు ఎస్ ధనుంజయరావు, కె. రాజారావు, బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగులు సంఘం నాయకులు ఎండి యూనస్, ఏ. ఎడుకొండలు, జాతీయ వికలాంగుల ఐక్యవేదిక నాయకులు, ఎన్ ఎస్ నారాయణ,సిపిఐ సినియర్ మహిళా నాయకురాలు డి. నిర్మలా, మచిలీపట్నం నియజకవర్గం కార్యదర్శిఒడుగు చైతన్య కుమార్, ఒడుగు రత్నకుమారి, రామకృష్ణ మచిలీపట్నం కోనేరు సెంటర్ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా మరో విద్యుత్ పోరాటానికి సిద్ధంకండి

**జగ్గయ్యపేట ఆగస్టు 28 మేజర్ న్యూస్ :** విద్యుత్తు భారాలు, స్మార్ట్ మీటర్ ను రద్దు చేయాలని కోరుతూ మరో విద్యుత్ పోరాటానికి సన్నద్ధం కావాలని సిపిఎం పార్టీ జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద బుధవారం ఆగస్టు 28, 2000 సంవత్సరం విద్యుత్ ఛార్జీల వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా షహీద్ చౌక్ (బషీర్ బాగ్) వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన అమరవీరుల 25వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు విధానాల్లో భాగంగా 2000 సంవత్సరం లో విద్యుత్ ఛార్జీలు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పెంచిందని, రాష్ట్రంలో ప్రజలు పెద్ద ఎత్తున వామపక్ష పార్టీలు ఆధ్వర్యంలో జరిగిన పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. ఆగస్టు 28 న ఛలో అసెంబ్లీ సందర్భంగా హైదరాబాద్ బషీర్ బాగ్ లో లాఠీ చార్జి, కాల్పులు జరిపిందని ముగ్గురిని ప్రభుత్వం బలికొన్నదని అన్నారు.ఆ తర్వాత 15 సంవత్సరాల పాటు ఏ ప్రభుత్వాలు విద్యుత్ ఛార్జీలు పెంచడానికి వెనుకాడాయన్నారు.మేము అధికారం లోకి వేస్తే విద్యుత్ ఛార్జీలు పెంచమని, స్మార్ట్ మీటర్లు రద్దు చేస్తామన్న తెలుగు దేశం కూటమి ప్రభుత్వం రూ.30 వేలు కోట్లు విద్యుత్ భారాలు వేసిందని, స్మార్ట్ మీటర్లు పెడుతున్నదని, వాటికి వ్యతిరేకంగా మరో పోరాటానికి సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రావెళ్ల శేషు, వి వి రాంప్రసాద్, కోట కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, దంతాల రాజేశ్వరి, జె వెంకటరావు, కోట రవికుమార్, కాకనబోయిన వెంకటేశ్వర్లు, షేక్ గౌస్ మియా, తిరుపతిరావు, ఎలకమ్మ తదితరులు పాల్గొన్నారు.



## గణేశుడు అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వినాయక చవితి సందర్భంగా పరసుపేట, పోలీసు వాటర్ ప్లాంట్ వద్ద వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయగా జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర రావు, కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థిస్తూ జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని,జిల్లాలో ప్రజలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో కుటుంబ సభ్యులందరితో ఆనందంగా నడపాలని కోరుకున్నారు. ఎస్పీ ప్రత్యేక పూజా కార్యక్రమం అనంతరం గణేశుడికి లడ్డూను అందించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అక్కడికి విచ్చేసిన సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు ప్రసాదాలు అందించి,వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ బి. సత్యనారాయణ,బందరు డీఎస్పీ సిహెచ్ రాజా, ఏ ఆర్ డీఎస్పీ కే.వెంకటేశ్వరరావు,సీ ఐలు, ఆర్ ఐలు, ఆర్ ఎస్ ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొండపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీలోని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశానుసారం చుట్ట కుదురు వాసు ఆధ్వర్యంలో కొండపల్లి గ్రామంలో షాప్ నెంబర్ 14 సంబంధించి స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సచివాలయం సిబ్బంది రేవతి పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నేత చెరుకూరివెంకట రాయుడు మృతి



**జికొండూర్ మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెరుకూరి వెంకట రాయుడు ఇటీవల మృతి చెందారు. నేడు గురువారం గుంటుపల్లిలో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు.ఈ విషయం తెలుసుకున్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియజేశారుచెరుకూరి వెంకటరాయుడు పార్టీకి అందించిన సేవలను స్మరించారు. ఆయన లేకపోవడం పార్టీకి తీరని లోటన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## అనాధలు భోజనం ప్యాకెట్లు పంపిణీ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** షిరిడి సాయి అన్న ప్రసాదం నిర్వాహకులు చిట్టా ప్రసాద్ ఆధ్వర్యంలో అనాధలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. గురువారం చన్నగిరి చంద్ర దంపతుల ఆర్థిక సహకారంతో లంకమ్మ గుడి, వంతెన సెంటర్లోని ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయం వద్ద ఉంటున్న వికలాంగులు, వితంతువులు, అనాధలు, సాధువులు, నిరుపేదలైన 80 మందికి చంద్ర దంపతులు భోజనం ప్యాకెట్లు అంద చేశారు. గత 15 సంవత్సరాలుగా చిట్టా ప్రసాద్ క్రమం తప్పకుండా నిత్యం భోజనం ప్యాకెట్లు పంపిణీ చేస్తుండడం విశేషం.



## పంచాయతీ సిబ్బందికి రెయిన్ కోట్లు పంపిణీ

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పులిగడ్డ పంచాయతీ సిబ్బందికి ఎడతెరిపిలేని వర్షాల దృష్ట్యా రెయిన్ కోట్లు అందజేశారు. గురువారం పంచాయతీ సెక్రటరీ బి అనిత ఆర్థిక సహకారంతో సమకూర్చిన రెయిన్ కోట్లు సర్పంచ్ డాక్టర్ దాసరి విజయకుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది వర్షాకాలంలో బయట విధులు నిర్వహించాలి అంటే తీవ్ర ఇబ్బంది పడుతున్నారు గమనించిన సెక్రటరీ రెయిన్ కోట్లు తీసుకొచ్చి గ్రీన్ అంబాసిడర్లకు అంద చేశారు. కార్యదర్శి తీసుకున్న ఈ నిర్ణయం పట్ల పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు



**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** మండలంలోని గండ్రాయి, జగ్గయ్యపేటలోని ఎరువుల దుకాణాలను విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ వారు తనిఖీలు చేశారు. బిల్ బుక్స్, స్టాక్ రిజిస్టర్స్ వెరిఫై చేసి స్టాక్ బుక్, గోడౌన్ లోని నిల్వలు తేడా ఉండడం వలన 3 లక్షల పదివేల రూపాయలు విలువ చేసే కాంప్లెక్స్ ఎరువులను 6ఏ నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిఐ మహమ్మద్ ఉమర్, కాని స్టేబుల్ రవికుమార్, మండల వ్యవసాయ అధికారి వి వరలక్ష్మి పాల్గొన్నారు.

# నేడు తెలుగు భాషా దినోత్సవం



గిడుగు వెంకట రామమూర్తి (ఫైల్ ఫోటో)



మండలి వెంకటకృష్ణారావు (ఫైల్ ఫోటో)

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రతి యేటా ఆగస్టు 29న తెలుగు కవి గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు. దేశ భాషలందు "తెలుగు లెస్స" అని శ్రీకృష్ణదేవరాయలు పొగిడిన తెలుగు భాష గౌరవార్థమే ఈ వేడుకలు. "చెయ్యేతి జై కొట్టు తెలుగోడా.. గతమెంతో ఘనకీర్తి గలవోడా.." అనే వేములపల్లి గీతం ఆలపించినప్పుడు ప్రతి తెలుగు మనిషి హృదయం గర్వంతో ఉప్పొంగిపోతుంది. తెలుగు భాష ద్రావిడ భాషలలో ఒక ప్రధాన భాష. 1966లో రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా తెలుగును రాష్ట్ర భాషగా ప్రకటించింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతమైన యానాం లోనూ తెలుగు అధికారిక భాషగా గుర్తింపు పొందింది. అంతేకాక 2008లో కన్నడతో పాటు తెలుగును ప్రాచీన భాషగా గుర్తించారు. హిందీ, బెంగాలీ తరువాత దేశంలో మూడవ అత్యధికులు మాట్లాడే భాషగానూ తెలుగు నిలిచింది. శుక్రవారం కవి గిడుగు వెంకట రామ మూర్తి 161వ జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు మరింత ప్రత్యేకంగా జరగనున్నాయి. అయితే, ఆయన పోరాటం చేసిన "తెలుగు భాష పరిరక్షణ" లక్ష్యం పూర్తిగా నెరవేరలేదని పలువురు భాషా ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలుగు భాష మరుగున పడకుండా ప్రతి తెలుగు వాడూ కృషి చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు తమ పిల్లలను ప్రభుత్వ తెలుగు పాఠశాలల్లోనే చదివేలా నిబంధనలు అమలు చేయాలని భాషా ప్రేమికులు సూచిస్తున్నారు. దివిసీమకు చెందిన ప్రముఖ గాంధేయవాది, దివిసీమ గాంధీగా పేరుపొందిన మాజీ మంత్రి వర్యులు స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు పేరు రాష్ట్ర అధికార భాష సంఘానికి పెట్టడం స్థానికులకు గర్వకారణమని ప్రాంతీయులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో సర్పంచ్ శివశంకర్



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బొద్దపాడు గ్రామంలో గ్రామ సచివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి, గ్రామ సర్పంచ్ మూడే శివశంకర్ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ ప్రజల కొండాల్సిన రేషన్ అక్రమ మార్గంలోనికి చొరబడకుండా సక్రమంగా అందించేందుకు ప్రభుత్వం స్మార్ట్ కార్డుల విధానాన్ని తీసుకువచ్చిందన్నారు. ఈ విధానం వల్ల కార్డుదారులకు ఇబ్బందులు లేకుండా త్వరితగతిన రేషన్ అందించేందుకు కూడా అవకాశం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నిమ్మగడ్డ సీతారాంబాబు, పిఎసిఎస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటరత్నం చౌదరి, ఉప సర్పంచ్ కూనపరెడ్డి శివశంకర్, గ్రామ రెవెన్యూ కార్యదర్శి నాగేశ్వరరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి రమాదేవి, గ్రామపంచాయతీ సభ్యురాలు కంబాల రమాదేవి, పాల కేంద్రం అధ్యక్షులు వసంత కుమార్, గుర్రాల వెంకటేశ్వరావు, రేషన్ డీలర్ శేషుబాబు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొండిపర్రులో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**పామర్రు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొండిపర్రు గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నూకవరపు వీరాంజనేయులు, పార్టీ బూత్ కన్వీనర్లు పసుపులేటి విజయ్ కుమార్, ముదునూరు సువర్ణ రాజు, గ్రామ జనరల్ సెక్రెటరీ ఏకుల చిరంజీవి, గ్రామ కమిటీ సభ్యులు మద్దాంశెట్టి సత్యం, వీఆర్వో అనిత, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలంలోని మూలపాడు గ్రామంలో విజయవాడ-హైదరాబాద్ ప్రధాన జాతీయ రహదారి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన బీపీసీఎల్ రిటైల్ ఔట్ లెట్ నారాయణ ఫిల్లింగ్ స్టేషన్ను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ గురువారం ప్రారంభించారు. కారులో ఇంధనాన్ని నింపారు. ఈ సందర్భంగా ఫిల్లింగ్ స్టేషన్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలని వారికి సూచించారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## కొండపల్లి మున్సిపాలిటీ ఇంచార్జ్ కమిషనర్‌గా మోస్మి



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన ట్రైనింగ్ క్లాస్ లకి వెళ్లడంతో ఇంచార్జ్ కమిషనర్ గా ప్రస్తుతం ఏఈ గా బాధ్యతలు నిర్వహిస్తున్న మోస్మి గనియ ఇంచార్జ్ కమిషనర్ గా నియామకం అయ్యారు. దానికి సంబంధించిన ఉత్తర్వులు గురువారం విడుదలయ్యాయి. మోస్మి ఏఈ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తూ కొండపల్లి మున్సిపాలిటీ పాలన గాడిలో పడేందుకు కృషి చేస్తున్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు సూచనలతో కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇంచార్జ్ కమిషన్‌గా నియామకంతో పలువురు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా గడ్డి కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గడ్డి కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతోనిండు నూరేళ్లు వర్ధిల్లాలని దీవించారు.పిఎసిఎస్ అధ్యక్షుడు ఎమ్.హరిబాబు టిడిపి నాయకులు వనపర్ల డేవిడ్ రాజుసాదం నరసింహ ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు తొర్రి కృష్ణగిరిజన నాయకులు బి గోపిరాజు పలువురు పాల్గొన్నారు.

# ప్రజలకు దోమల వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోండి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజలకు దోమల వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు తెలెత్తకుండా చర్యలు తీసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం గురువారం ఉదయం శాఖాధిపతులతో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో అన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో కమిషనర్ మాట్లాడుతూ కురుస్తున్న వర్షాల దృశ్య, మాన్సూన్ రెస్పాన్స్ టీం అప్రమత్తంగా ఉంటూ, మూడు షిఫ్ట్ లలో 24 గంటలు పని చేస్తూ, రోడ్ల పైన నీటి నిల్వలను ఎప్పటికప్పుడు తీసేయాలని కమిషనర్ ఉన్నారు. ప్రజారోగ్య సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉంటూ నిల్వ ఉన్న నీళ్లలో యాంటీ లార్వే ఆపరేషన్లు నిర్వహిస్తూ దోమల ఉత్పత్తును ఎక్కడికక్కడ నిలిపివేయాలని, దోమలను నిర్మూలించాలని, దోమల వల్ల కలిగే అనారోగ్య సమస్యలను ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డ్రోన్ సర్వేలెన్సు ద్వారా ఖాళీ స్థలాలలో నీటి నిల్వలను గుర్తించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దోమల వల్ల ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు తెలెత్తనివ్వకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ యాంటి లార్వే ఆపరేషన్లు, ఫాగింగ్ నిర్వహిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు.

# వర్షాన్ని సైతం లెక్కచేయని భక్తి



**కంచికచర్ల ఆగష్టు 28 మేజర్ న్యూస్ :** వినాయక చవితి పండుగ పర్వదినం సందర్భంగా కంచికచర్ల 8వ వార్డులో జుజ్జూరు రోడ్లో అపార్ట్ మెంట్ ప్రక్కదేవిరెడ్డి వారి బజార్ లో ఏర్పాటు చేసిన వినాయకుడిని మండలంలో బుధవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు మాట్లా డుతూ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మహిళలు, ఈ ప్రాంత వాసులు వినాయక చవితి ఉత్సవాలలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పండుగలు మన సంస్కృతి లో భాగలని ముఖ్యంగా వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరు చిన్న పెద్ద తేదా లేకుండా పల్లెల్లో పట్టణాల్లో అన్ని ప్రాంతాల్లో గణనాధుని వేడుకలు ఆనందోత్సాహాలతో జరుపుకుంటారన్నారు. విఘ్నాలు కలగకుండా ప్రతి పని విజయవంతంగా పూర్తి అయ్యేందుకు మొదటి పూజ గణపతి తో మొదలు పెడుతూరాని తెలిపారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ప్రధాన కార్యదర్శి లు దేవి రెడ్డి శ్రీనివాసరావు 324, దేవరకొండ గురవయ్య, బారు శ్రీనివాసరావు, దేవిరెడ్డి లక్ష్మీనారాయణ బండారుపల్లి శబరీ,బొక్కిసం భూషణం, తుమ్మల గోపాలకృష్ణ రెడ్డి, గ్రంధి ఆదిత్య,ఆకుల రామారావు, చంట్టి,ముప్పు ప్రసాద్, మండల శివ, ఇల్లా సుబ్బారావు,, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## చిన్నారులతో వినాయకునికి ప్రత్యేక పూజా కార్యక్రమం

**పామర్రు మేజర్ న్యూస్ :** వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా పామర్రు విష్ణాలయం కళ్యాణ మండపంలో ఉయ్యాలవాడ నరసింహ రెడ్డి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చిన్నారులతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులతో నిర్వహించిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమానికి గ్రామస్తుల నుండి ప్రత్యేక స్పందన లభించడంతోపాటు కమిటీ నిర్వాహకులను గ్రామస్తులు అభినందించారు.



# విద్యార్థి దశ నుండే ఆరోగ్యము పట్ల అవగాహన కలిగి ఉండాలి



**పామర్రు మేజర్ న్యూస్:** పామర్రు మండలం నిమ్మకూరు గ్రామంలో ఎన్.ఎల్.వి.ఆర్.జి.ఎస్.ఆర్.వి ప్రభుత్వ గురుకుల కళాశాలలో గురువారం కళాశాల పూర్వ విద్యార్థులు, ఈ సత్యసాయి సేవాసమితి మచిలీపట్నం సంయుక్తంగా ఉచిత చర్మవ్యాధుల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా వైద్య విభాగ సమన్వయకర్త డాక్టర్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహములలో ఉండి చదువుకునే పిల్లల ఆరోగ్యము, ఆహారము పట్ల శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా చర్మవ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉండటంతో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. మచిలీపట్నం సమితి కన్వీనర్ పోతుకూచి ఆంజనేయకుమార్ మాట్లాడుతూ సత్య సాయిబాబా శత జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా గ్రామీణ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రముఖ చర్మవ్యాధుల నిపుణులు డాక్టర్ కోసూరి ఫణి కుమార్ మాట్లాడుతూ సత్య సాయి సేవాసమితి ద్వారా అనేక వైద్య సేవలు అందడం చాలా ఆనందదాయకమని, హాస్టల్ లో పిల్లలకి, చర్మవ్యాధుల సమస్యలు ఎక్కువగా ఉంటాయని, వాటికి తగు జాగ్రత్తలు ముందుగా తీసుకున్నట్లయితే, ఆ విద్యార్థి బాగుండటమే కాకుండా, వసతి గృహం లోని పిల్లలందరూ ఆరోగ్యంగా ఉంటారని, వ్యాధి కన్నా వ్యాధి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రిటైర్డ్ ఎంఈఓ అనుమకొండ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంతో పాటు చదువు యెడల శ్రద్ధ వహించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మి కుమారి మాట్లాడుతూ తమ కళాశాల పిల్లలకు ఈ అవకాశాన్ని కలిగించిన పూర్వ విద్యార్థులకు, సత్య సాయి సేవా సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ కె శివప్రసాద్, పోతుకూచి వరప్రసాద్, వై. రాజామోహన్, ఎమ్.బి. రామమూర్తిలతో పాటు బి.శైలజ, కొట్టె నాగమణి, పోతుకూచి నాగమణి, సోమేశ్వరి దేవి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ భారంపై పోరాటానికి సిద్ధం కండి..





**నందిగామ, ఆగస్టు 28, మేజర్ న్యూస్ :** విద్యుత్తు భారాలు, స్మార్ట్ మీటర్ ను రద్దు చేయాలని కోరుతూ మరో విద్యుత్ పోరాటానిక వామపక్ష పార్టీల పిలుపునిచ్చాయి.ఆగష్టు 28, 2000 సంవత్సరం విద్యుత్ ఛార్జీల వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా షహీద్ చౌక్ (బషీర్ బాగ్) వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన అమరవీరుల 25వ వర్ధంతి సందర్భంగా నివాళులు నందిగామ గాంధీ సెంటర్‌లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నివాళులర్పించారు.ఆ సందర్భంగా నందిగామ నియోజకవర్గ భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి కామ్రేడ్ సుందూరు సుబ్బారావు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు విధానాల్లో భాగంగా 2000 సంవత్సరంలో విద్యుత్ ఛార్జీలు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పెంచిందని, రాష్ట్రంలో ప్రజలు పెద్ద ఎత్తున వామపక్ష పార్టీలు ఆధ్వర్యంలో జరిగిన పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. ఆగస్టు 28 న ఛలో అసెంబ్లీ సందర్భంగా హైదరాబాద్ బషీర్ బాగ్ లో లాఠీ చార్జి, కాల్పులు జరిపిందని ముగ్గురిని ప్రభుత్వం బలికొన్నదని అన్నారు. ఆ తర్వాత 15 సంవత్సరాల పాటు ఏ ప్రభుత్వాలు విద్యుత్ ఛార్జీలు పెంచడానికి వెనుకాడాయన్నారు.మేము అధికారం లోకి వేస్తే విద్యుత్ ఛార్జీలు పెంచము అని, స్మార్ట్ మీటర్లు రద్దు చేస్తామన్న తెలుగు దేశం కూటమి ప్రభుత్వం రూ.30 వేలు కోట్లు విద్యుత్ భారాలు వేసిందని, స్మార్ట్ మీటర్లు పెడుతున్నదని, వాటికి వ్యతిరేకంగా మరో పోరాటానికి సిద్ధం కావాలన్నారు. అమర వీరుల త్యాగాల స్పూర్తి తో పోరాడతామని అన్నారు.సూపర్ సిక్స్ పేరుతో ప్రజలపై లక్ష కోట్ల భారాలు మోపిందన్నారు. సిపిఎం కార్యదర్శి కె.గోపాల్ ప్రతిజ్ఞ చేయించారు.

సిపిఐ నాయకుడు చుందూరు సుబ్బారావు అమరుల చిత్రపటానికి పూలమాలలు వేశారు.మీ త్యాగాలను వృధా కానివ్వబోమని మీరు చూపిన సమరశీల బాటలో రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తున్న మోదీ – ఆదానీ అనుకూల విద్యుత్ సంస్కరణలు, పెంచిన విద్యుత్ చార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు, స్మార్ట్ మీటర్లు, తదితర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని ప్రతిజ్ఞ చేస్తున్నాం. జోహార్ కామ్రేడ్ రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి.ఈ కార్యక్రమం సిపిఐ నందిగామ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కట్టా చామంతి షేక్ గుల్ మహమ్మద్ నందిగామ మండల కార్యదర్శి మనీ హనుమంతరావు సిపిఐ నాయకులు రాంబాబు షేక్ మౌలాలి పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట కళ్యాణ్,సిపియం నాయకులు సయ్యద్ ఖాసీం,జి. గోపినాయక్, వి. రవిశేఖర్,లాజర్, కరి వెంకటేశ్వరావు, వి. ఏసోబు సిపిఐ నాయుకులు కట్టా చాంమతి, అంజినేలు మస్తాన్, తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు





**నందిగామ, ఆగస్టు 28, మేజర్ న్యూస్ :** వినాయక చవితి పర్వదినాన్ని నందిగామ పరిసర ప్రాంతాలలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు, గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక చవితి పర్వదినాన మొదటి రోజు పలు గ్రామాలలోని విఘ్నేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకాలు పుష్ప పత్రి పూజలు వేదొక్తంగా జరిగాయి, నందిగామ పట్టణంలోని రథం బజార్ లో 23 సంవత్సరాలుగా గణేష్ ఉత్సవ కమిటీ యువత ఆధ్వర్యంలో పర్యావరణహితంగా 15 అడుగుల మట్టితో తయారుచేసిన బ్రహ్మ విష్ణు మహేశ్వర సహిత సిద్ధిబుద్ధి విద్యా గణపతి విఘ్నాలు తొలగించి విజయాన్ని ప్రసాదించే స్వామి కొలువు తీరాడు, వాసవి మార్కెట్ మెయిన్ బజార్,గాంధీ సెంటర్, రైతు పేట,నెహ్రూ నగర్, టిడిపి కార్యాలయం లో పలు చోట్ల ఏర్పాటుచేసిన పందిళ్లను సర్వాంగ సుందరంగా అలంకారం చేసి మహాగణపతి ఏర్పాటు చేసి వేదమంత్రచార నడుమ విఙ్ఞాధిపతికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు, వినాయక చవితి పర్వదినం ప్రాముఖ్యత లోని విఘ్నేశ్వర జననం చంద్ర దర్శన దోషం, పార్వతీదేవి శాపవిమోచనంపై భక్తులు కథలో చదువుకొని స్వామివారి పూజా అక్షతలు, శిరసన ధరించి విఙ్ఞానాల తొలగించాలని విఙ్ఞానాన్ని ప్రసాదించాలని భక్తులు స్వామివారిని వేడుకొన్నారు,, ఆయా ప్రాంతాలలో ఏర్పాటుచేసిన వినాయక చవితి పందిళ్ళలో సాయంత్రం భక్తులు బారులు తిరిగి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆయాచోట్ల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రసాదాలను పంపిణీ చేశారు.

# వరిలో చీడపీడల యాజమాన్య పద్ధతులపై సూచనలు




**పామర్రు మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వరి పంట సాగులో చీడ పీడల యాజమాన్య పద్ధతులపై గురువారం పామర్రు మండలంలోని కొమరవోలు గ్రామంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సమన్వయ కర్త డా. సుధారాణి మాట్లాడుతూ పంటల సాగులో అధిక మోతాదులో రసాయనాలు వినియోగిస్తున్నారని, సాగు ఖర్చు అధికంగా మారి నికర ఆదాయం తగ్గుతుందని, రసాయనేతర పద్ధతులు అవలంభించి అవశేష రహిత పంట ఉత్పత్తులు పొందాలని తెలిపారు. వరిలో ఎలుకలు అధిక నష్టాన్ని కలుగచేస్తు న్నాయని వాటి యాజమాన్య పద్ధతులను, పాటించాల్సిన మెళకువలను సుధారాణి రైతులకు వివరించారు. వరిలో ఆశించే చీడ పీడల యాజమాన్య పద్ధతులను సస్యరక్షణ శాస్త్రవేత్త రేవతి తెలియచేశారు. తదుపరి ఇఫ్కో కంపెనీ వారి ద్వారా డ్రోన్ తో మందుల పిచికారీ పై అవగాహన, నైపుణ్యత ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో డివిజన్ మేనేజర్ నంద కిషోర్, సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకురాలు పావని, పలువురు రైతులు పాల్గొన్నారు.



## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం శాసనసభ్యులు వసంత వేంకట కృష్ణ ప్రసాద్ విజ్ఞప్తి.గత మూడు రోజుల నుంచి, వాతావరణ శాఖ ఇచ్చిన సమాచారం ప్రకారం మరొక ఐదు రోజులు భారీ వర్షాలు కురుస్తాయి కాబట్టి మైలవరం నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు, కృష్ణానది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జాలర్లు కృష్ణా నదిలోకి చేపల వేటకు వెళ్ళవద్దు అని విజ్ఞప్తి చేస్తున్నాను మీకు ప్రభుత్వాధికారులు 24 గంటలు అందుబాటులో ఉంటారు. మీకు ఈ వర్షం వలన ఎటువంటి సమస్య వచ్చినా మీకు దగ్గరలో ఉన్న అధికారులను సంప్రదించాల్సిందిగా కోరారు.



## కట్టు కాలవ గండ్లు పూడ్చిన లంక లితీష్

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం గ్రామంలో రెండు రోజుల నుంచి కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు కట్టు కాలువకు గండ్లు పడటంతో చెరువులో నీరు దేవుని చెరువులోని ఇళ్ళ వైపు యాదవుల బజారులోని ఇళ్ల వైపుకు వరద ప్రవాహం రావడం గమనించి, తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ వెంటనే స్పందించి కట్టు కాలువ గండ్లను గురువారం జెసిబి సహాయంతో గండ్లును పూడ్చినారుఈ సందర్భంగా దేవుడు చెరువులోని ప్రజలు,యాదవుల బజార్ లోనే ప్రజలు మా సమస్య పట్ల వెంటనే స్పందించి ఎటువంటి ఆస్తి నష్టం జరగకుండా కట్టు కాలువ గండ్లు పూడ్చన లంక లితీష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వర్షాలకు కుదేలవుతున్న ప్రజలు

### రహదారులన్నీ జలమయం.. నీట మునిగిన పంట పొలాలు





**కంచికచర్ల ఆగస్టు 28 మేజర్ న్యూస్ :** వర్షాల దెబ్బకి ప్రజలు కుదేలవుతున్నారు. ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లు జలమయంగా మారాయి. అల్పపీడన ద్రోని కారణంగా గత మూడు,నాలుగు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాల కారణంగా జనజీవనం స్తంబించిపోయింది. పంట పొలాలు నీట మునిగిపోయాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంట నీటిపాలయ్యేసరికి రైతులు అల్లడితల్లడి అవుతున్నారు. అకాల వర్షాలకు మురుగు కాలవల పారుదల్లేక అంతర్గత రోడ్లు జలమయంగా మారాయి. పంచాయతీ వారు కనీసం నెలలో ఒకసారి కూడా కాలవలు తీకపోవటం వల్లే ఈ పరిస్థితులు దాపురించాయని ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక జుజ్జూర్ రోడ్డు,గొట్టుముక్కల రోడ్డు,ఇందిరా కాలనీ,ప్రణీత కాలనీ,అంబేద్కర్ కాలనీ అరుంధతి కాలనీ,వసంత కాలనీలలో షాపులు ఇల్లు వర్షపు నీట ముని గాయి. అధికారుల తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## మట్టి గణపతులను పూజించండి...
## పర్యావరణాన్ని పరిరక్షించండి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వినాయక చవితి పర్వదినం సందర్భంగా భక్తులు పర్యావరణ హితమైన మట్టి గణపతి విగ్రహాలను పూజించి జల కాలుష్యాన్ని అరికట్టాలని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం కోరారు బుధవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో కొల్లిపర బదరి వెంకట్ నారాయణ మెమోరియల్, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ సంయుక్త ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మండలి వెంకట్రాం ముఖ్య అతిథిగా విచ్చేసి మట్టి గణపతి విగ్రహాల పంపిణీ ప్రారంభించారు. కోర్ట్ సెంటర్లోని చైల్డ్ హుడ్ స్వచ్ఛంద సేవ సంస్థ కార్యాలయం వద్ద సభ్యులు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసారు. భావితరాల భవిష్యత్తు కోసం పర్యావరణాన్ని కాపాడుకుందాం అంటూ మట్టి గణపతిని పూజించేందుకు అవగాహన కలిగిస్తూ నాలుగవ సంవత్సరం గణపతి మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సామర్ల మల్లి, అన్నపరెడ్డి కృష్ణ. యాసం శోభన్ బాబు, అద్దేపల్లి నాగేశ్వరరావు, బొప్పన నరసింహారావు. రామారావు లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## వీరాంజనేయ దేవస్థానం హుండీ ఆదాయం 6.69 లక్షలు



పామర్రు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఉండ్రపూడి - పోలవరం క్రాస్ రోడ్ లో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానము లో గురువారం హుండీల లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఆలయంలోని నాలుగు హుండీలు తెరిచి లెక్కింపు జరుపగా 91 రోజులకు గాను 6,69,702 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి పివిఎన్వి ప్రసాదరావు తెలిపారు. శ్రీ ఇంద్రకీలాద్రి కొత్తపేట విజయవాడ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానము కార్యనిర్వహణాధికారి ఎస్వి సుబ్బారావు పర్యవేక్షణలో గ్రామస్తులు, మాజీ ఉత్సవ కమిటీ సభ్యులు మట్టా వెంకటేశ్వరరావు, వెన్నా శ్రీనివాసరావు, కూనపురెడ్డి సుబ్బారావు, ఈడే గంతేశ్వరావు, సేవా కమిటీ సభ్యులు పాల్గొని సహకరించినట్లు ప్రసాదరావు తెలిపారు.

## సమగ్ర పురుగుల యజమాన్యంపై క్షేత్ర సందర్శన



తోట్లవల్లూరు మేజర్ న్యూస్ : మండల పరిధి లోని భద్రిరాజుపాలెం గ్రామంలో ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధి లోని ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవే త్తలు క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా చెరుకు పంటలో సమగ్ర పురుగుల యాజమాన్యం పై క్షేత్ర సందర్శన చేశారు. కేవీకే సమన్వయ కర్త డా. డి. సుధా రాణి ఈ సందర్భంగా మాట్లాడుతూ చెరుకులో పీక పురుగు, పొలుసు పురుగు యాజమాన్యం గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి రైతులకు వివరించారు. చెరుకులో అధిక వర్షాలకు ముంపుకు గురి అయినట్టు అయితే వడలు తెగులు ఆశించే అవకాశం ఉంటుందని, కనుక అధికంగా ఉన్న మురుగు నీటిని బయటకు పంపి తదుపరి నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ లేదా బ్లూ కాపర్ 3.0 గ్రాముల చొప్పున లీటరు నీటికి కలిపి నేలను తడుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సస్యరక్షణ శాస్త్రవేత్త డా.రేవతి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు బోర్ల శంకుస్థాపన

### ఎంపీపీ మలక్ బషీర్



కంచికచర్ల ఆగస్టు 28 మేజర్ న్యూస్ : మండల ప్రజల నీటి సమస్యను తీర్చడమే ప్రధాన లక్ష్యమని ఎంపీపీ మలక్ బషీర్ పేర్కొన్నారు.కంచికచర్ల గ్రామ ప్రజల అవసరాలను గమనించి , వారిని దృష్టిలో ఉంచుకొని స్థానిక ఎంపీటీసీ బర్రె ఉదయ్ కిరణ్ విజ్ఞప్తి మేరకు అంబేద్కర్ కాలనీలో పలు ప్రదేశాలలో రెండు బోరు పంపులకు మండల ఎంపీపీ మలక్ బషీర్ గురువారం శంకుస్థాపన చేశారు. ముందుగా ఎంపీపీ భారత రాజ్యాంగ నిర్మాత, మానవ హక్కుల ప్రధాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలకు నీటి సమస్యను ,నీటి ఎద్దడిని తగ్గించడానికి మండల పరిషత్ బోర్డు కొంత నిధులను కేటాయించిందని దానిలో భాగంగా అంబేద్కర్ కాలనీలో రెండు బోరు పంపులు మంజూరు చేసి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా మండల గ్రామాలలోని ప్రజలు మీ ప్రాంతాలలో త్రాగునీటి సమస్య గాని ,బోరు పంపుల అవసరాలు గాని ఉన్నట్లయితే స్థానిక ఎంపీటీసీల దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు. అట్టి సమస్యలను వెంటనే త్వరగతిన తీరుస్తామని స్పష్టం చేశారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న బోరు పంపులను ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి బర్రె ఉదయ్ కిరణ్, వార్డ్ మెంబర్లు బర్రె శంకరరావు,చట్టి.పద్మ,ఉబ్బన శ్రీను, పగడాల వెంకీ, రేణుక, నవీన్ ,వంశీ కోటి తదితరులు పాల్గొన్నారు.

# కోత అరికట్టేందుకు శాశ్వత పరిష్కార చర్యలు

### పాత ఎడ్లంక దీవి కోత పరిశీలించిన సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ అధికార బృందం





అవనిగడ్డ, మేజర్ న్యూస్ : కృష్ణానది వరదల కారణంగా నదీగర్భంలో ఉన్న పాత ఎడ్లంక దీవి కోత అరికట్టేందుకు శాశ్వత పరిష్కార మార్గాల ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ అధికారుల బృందం తెలిపారు. గురువారం ఎమ్మెల్యే మండలి బుద్ద ప్రసాద్ తనయుడు వెంకట్రామ్ నేతృత్వంలో అధికారుల బృందం పాతఎడ్లంక దీవి చుట్టూ నెలకొన్న నది కోత సమస్యను పడవలో తిరిగి పరిశీలించారు. గ్రామంలోకి వెళ్లి కోత కారణంగా పలు ఇళ్ళు, చెట్లు, గుడి నదిలో పడిపోయిన ప్రదేశాన్ని పరిశీలించారు. దీవి వాసులతో మాట్లాడి వారి సమస్యలు, అభిప్రాయాలు, నది కోతకు గురవుతున్న క్రమం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొందరు మహిళలు తమకు అవనిగడ్డలో ప్లాట్లు ఇవ్వాలని కోరగా, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆదేశాల మేరకు నివేశన స్థలాలు ఇచ్చేందుకు అధికారులు సిద్దంగా ఉన్నట్లు మండలి తెలిపారు. ఇటీవల గ్రామసభలో అర్జీలు సమర్పించిన వారు కాకుండా ఇంకా ఎవరైనా ప్లాట్లు కావాలంటే తమకు అర్జీలు సమర్పించాలని తహసీల్దార్ కే.నాగమల్లేశ్వరరావు సూచించారు. అనంతరం ఇటీవల రెవిన్యూ అధికారులు డ్రోన్ ద్వారా తీయించిన వీడియోలను ఎంపీపీ స్కూల్లో పరిశీలించారు. ఈ సందర్భంగా విజయ్ భాస్కర్ మాట్లాడుతూ అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కృషితో సీఎం చంద్రబాబు ఆదేశాలతో దీవిని పరిశీలించినట్లు తెలిపారు. సమస్య శాశ్వత పరిష్కారానికి తగిన ప్రణాళికను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని తెలిపారు. నది సముద్రంలో కలిసే ప్రాంతంలో నది ప్రవాహం తరచూ తన దిశను మార్చుకుంటూ ఉంటుందన్నారు. ఈ క్రమంలో నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో కూడా తరచూ మార్పులు సంభవిస్తూ, నూతన ఇసుక, మట్టి దిబ్బలు ఏర్పడుతూ ఉంటాయన్నారు. వీటి ప్రభావంతో పాత దీవులు కోతకు గురి అవుతూ ఉంటాయన్నారు. బ్రహ్మపుత్ర నది వద్ద ఇలాంటి పరిస్థితి ఎదుర్కొనేందుకు జియో ట్యూబ్, జియో బ్యాగ్, జియో గ్రాయిన్స్ తరహా ఏర్పాట్లు చేస్తూ ఉంటామన్నారు. ఇక్కడ కూడా అలాంటి ఏర్పాట్లు చేసే అంశం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య శాశ్వత పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ ఎస్ఈ జే.శివకుమార్ రెడ్డి, కృష్ణా డెల్టా సిస్టం సీఈ బి.రాంబాబు, ఇరిగేషన్ ఎస్ఈ ఆర్.మోహనరావు, కేసీ ఈఈ రావెళ్ల రవికిరణ్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఆర్.సీ డీఈఈ సీహెచ్.గోపీనాథ్, ఏఈఈ కట్టా హరీష్, సర్పంచ్ పాలెపు సామ్రాజ్యం, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

### మున్సిపల్ కమిషనర్ లోవరాజు



నందిగామ, ఆగస్టు 28, మేజర్ న్యూస్: పురపాలక సంఘం పరిధిలో నివసించుచున్న ప్రజలకు విజ్ఞప్తి, పట్టణములో కురుస్తున్న భారీ వర్షముల వలన, మున్నేరు స్కీం వద్ద వరదల కారణంగా వలన మంచి నీరు సరఫరా చేయు మోటార్లు ఆన్ చేయడానికి అవకాశం లేకపోవడంతో నీటి సమస్య ఏర్పడిందని, ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ జి. లోవరాజు కోరారు. నీటి ప్రవాహం తగ్గిన వెంటనే మోటార్లను రిపేర్ చేసి నీరు విడుదల అత్యవ సరంగా చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రస్తుతం కీసర, గుడిమెట్ల నుంచి వచ్చే నీటినే పురపాలక సంఘ పరిధిలో సర్దుబాటు వల్ల నీటి విడుదల ఆలస్యంగా జరుగుతుందని తెలియజేయడమైనది. తాగు నీటికి అంతరాయం ఏర్పడటం వలన ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయగలవారమని తెలియపరచుకొనుచున్నాము. ఇటీవల ప్రధాన డ్రెయిన్ల నందు పూడిక తీసిన కాలవలను పరిశీలించారు. అంతేకాకుండా సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు ప్రత్యేక దృష్టి సారించాలని, వర్షాలు పడుతుం డటంతో నీటిని కాచి చల్లార్చుకొని త్రాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పణి శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## గన్నవరంలో భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలు



గన్నవరం, ఆగస్టు 28, మేజర్ న్యూస్ : గన్నవరం కొత్తపేట శ్రీ గణపతి సేవా సమితి ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు భక్తుల సహకారంతో వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠాపించి, ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆలయ ప్రాంగణానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు. కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది. వినాయకుని ఆశీస్సులు అందుకోవాలనే ఉత్సాహంతో ప్రతి వర్గానికి చెందిన ప్రజలు కార్యక్రమానికి హాజరై పండుగ వాతావరణాన్ని మరింత ఆహ్లాదకరంగా మార్చారు. సాయంత్రం స్వామివారి విగ్రహాన్ని ట్రాక్టర్ పై రంగురంగుల లైటింగ్స్, డప్పు వాయిద్యాలతో ఊరేగించారు. గన్నవరం పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భక్తులు "గణపతి బప్పా మోరియా" నినాదాలతో ఊరేగింపులో పాల్గొని భక్తి వాతావరణాన్ని అలరించారు. అనంతరం ఏలూరు కాలువలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో నక్కా శ్రీనివాసరావు, తాడిశెట్టి వెంకటేశ్వరరావు, తాడిశెట్టి నాగయ్య, తాడిశెట్టి మల్లికార్జునరావు, నక్కా వంశీతో పాటు గ్రామ పెద్దలు, స్థానికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## వైభవోపేతంగా వినాయకచవితి ఉత్సవాలు ప్రారంభం



గుడ్లవల్లేరు ఆగస్టు 28 మేజర్ న్యూస్ : వైభవోపేతంగా వినాయకచవితి వేడుకలను మండలం లోని అన్ని గ్రామాల్లో వాడవాడలా భక్తులు ప్రారంభించారు. కౌతవరం పెద దళితవాడలోని టి.వెంకటేశ్వరరావు భక్త బందం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన చవితి పూజల్లో చిరంజీవి క్రియేషన్ అధినేత, ప్రముఖ సినీ నిర్మాత చల్లపల్లి అమరప్రసాద్ పాల్గొన్నారు. గుడ్లవల్లేరులోని బాల వినాయక కమిటీ యువకులు వినాయక చవితి వేడుకల్ని వర్షంలో సైతం నిర్వహించి తమకున్న భక్తిని చాటుకున్నారు. యువకులు తమదైన శైలిలో రంగు రంగుల డెకరేషన్లతో పందిళ్లను సుందరంగా ఏర్పాటు చేశారు. విద్యుద్దీపాలను పందిళ్లకు ఏర్పాటు చేసి ఉత్సవాలను నిర్వహించారు.


## చెరువును తలపిస్తున్న నేషనల్ హైవే రోడ్డు





నందిగామ, ఆగస్టు 28, మేజర్ న్యూస్: పట్టణ శివారు అంబారుపేట క్రాస్ రోడ్డు వద్ద నేషనల్ హైవే ఫ్లై ఓవర్ పక్కన హైవే రోడ్డు రెండు అడుగుల గుంటల మయంతో చెరువును తలపిస్తుంది. గురువారం సాయంత్రం మహారాష్ట్రకు చెందిన లారీ క్రాస్ రోడ్డు వద్దకు వచ్చిన సమయంలో గతుకుల్లో పడి కమాన్ కట్టలు విరిగి లారీ ఆగిపోయింది. లారీ డ్రైవర్ మాట్లాడుతూ దేశమంతా జాతీయ రహదారిపై తిరిగాను. ఇంత గతుకుల రోడ్డు ఎక్కడ లేదని ఆరోపించారు. గత ఆరు సంవత్సరాలుగా హైవే ఫ్లైఓవర్ పనులు నత్త నడక నడుస్తున్నాయి. హైవే సిబ్బంది తక్షణమే స్పందించి రెండు అడుగుల మేర ఏర్పడిన గుంటలపై అర్జెంటుగా మెటల్ వేసి ఫ్లైఓవర్ పనులు తొందరగా పూర్తి చేయాలని నందిగామ పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# అధునాతన హార్డ్వాటర్ ప్రొటెక్షన్ సోలారియం బ్లేజ్‌ను ప్రవేశపెట్టిన క్రాంప్టన్




**విజయవాడ మేజర్ న్యూస్ :** ఉపకరణాలు జీవనశైలికి పొడిగింపుగా మారుతున్నందున, నిజమైన వినూత్నత నేడు పని తీరును అందించడమేకాకుండా రోజువారీ జీవితాన్ని కూడా ఉన్నతీకరించే డిజైన్లలో ఉంది. వినియోగదారుల ఎలక్ట్రికల్స్‌లో భారతదేశ విశ్వసనీయ పేరు అయిన క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, అద్భుతమైన బంగారు లోహపు ఫినిషింగ్, హార్డ్ వాటర్ సవాళ్లను ఎదుర్కోవడానికి బలమైనయాంటీ-స్కేల్ టెక్నాలజీని కలిగి ఉన్న సరికొత్త సోలారియం బ్లేజ్‌ను ఆవిష్కరించింది.సొగసైన, కాంపాక్ట్ ఫామ్ఫ్యాక్టర్, సమకాలీన ఇంటీరియర్‌లలో సులభంగా సరిపోయే ప్రీమియం సౌందర్యంతో, ఈ ఉత్పత్తి 'ఆకట్టుకోవడానికి రూపొందించబడింది, ఓర్చుకునేలా నిర్మించబడింది' - ఆధునిక భారతీయ కుటుం బాల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి సౌందర్య చక్కదనం, ఇంజనీరింగ్ బలాన్ని కలిపిస్తుంది, ముఖ్యంగావర్షాకాలంలో నీటి నాణ్యత అనూహ్యంగా మారినప్పుడు. కార్యాచరణను కూడా అందిస్తూ, అంతర్గత భాగాలనుపూర్తి చేసే ఉపకరణాలను నేటి ఇళ్లు డిమాండ్ చేస్తున్నాయి. ప్రధాన భారతీయ నగరాల్లోపట్టణీకరణ వేగంగా విస్తరిస్తున్నందున, బోర్‌వెల్ నీటిపై ఆధారపడటం గణనీయంగా పెరిగింది- దానితో పాటు రోజువారీ వినియోగంలో హార్డ్ వాటర్ సంబంధిత పెరుగుతున్న సవాలునుతీసుకువచ్చింది. నీటి వనరులో ఈ మార్పు ఇళ్లలో హార్డ్ వాటర్‌ను ఒక సాధారణవాస్తవికతగా మార్చింది. ఇది అధిక ఖనిజ కంటెంట్ ఉపకరణాలపై, ముఖ్యంగా వాటర్హీటర్‌లపై నిరంతరం అవశేషాలు పేరుకుపోయేందుకు దారితీస్తుంది. దీని ఫలితంగా కాలక్రమేణా హీటింగ్ సామర్థ్యం తగ్గడం, అధిక శక్తివినియోగం, తరచుగా మెయింటెనెన్స్ చేయాల్సిరావడం జరుగుతుంది. పెరుగుతున్న ఈ ఆందోళనను అర్థం చేసుకుని, క్రాంప్టన్హీటింగ్ ఎలిమెంట్‌పై ప్రత్యేకంగా రూపొందించిన యాంటీ-స్కేల్ పూతతో సోలారియం బ్లేజ్‌నుఅభివృద్ధి చేసింది, ఇది 2000 పిపిఎం వరకు టిడిఎస్ స్థాయిలతో హార్డ్ వాటర్ పరిస్థితులలో వాడకానికిఅనుకూలంగా ఉంటుంది. ఈ ఉత్పాదన హీటింగ్ పనితీరును మెరుగుపరచడమే కాకుండా పేరుకుపోవడాన్ని తగ్గిస్తుంది. హీటింగ్ ఎలిమెంట్ జీవితాన్ని పొడిగిస్తుంది. మళ్లీ మళ్లీ సర్వీసింగ్ అవసరంలేకుండా సుస్థిర వినియోగానికి వీలు కల్పిస్తుంది. అంతేకాకుండా, తన సొగసైన డిజైన్ఆధునిక ఇళ్లలో సజావుగా కలపడానికి వీలు కల్పిస్తుంది - పనితీరు, దృశ్యఆకర్షణను మిళితం చేస్తుంది. కొత్త ఆవిష్కరణ గురించి క్రాంప్టన్ గ్రీవ్స్కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ - లార్జ్ డొమెస్టిక్అప్లయెన్సెస్, మల్హార్ వాడ్కే మాట్లాడుతూ, "నేటి ఇళ్లకు ఇప్పటిపరిస్థితుల్లో విశ్వసనీయంగా పని చేయగల ఉపకరణాలు అవసరం, అదే సమయం లో అవి ఆధునిక జీవనశైలిని కూడా పూర్తిచేసేలా ఉండాలి. ముఖ్యంగా వర్షాకాలంలో ఈ సమస్య ఎక్కువగా ఉండే, పెరుగుతున్న హార్డ్వాటర్ సమస్యను పరిష్కరించడానికి మేం సోలారియం బ్లేజ్‌తో, డిజైన్నైపుణ్యం, బలమైన యాంటీ-స్కేల్ టెక్నాలజీని ఒకచోట చేర్చాం. సమర్థవంతమైన హీటింగ్,దీర్ఘకాలిక మన్నికను అందించడానికి నిర్మించబడిన ఇది, సమకాలీన ప్రదేశాలకు సజావుగా సరిపోయే ప్రీమియంసౌందర్యాన్ని కూడా తెస్తుంది. ఈ ఆవిష్కరణ రోజువారీ సమస్యలను పరిష్కరించే, మొత్తంవినియోగదారు అనుభవాన్ని మెరుగుపరిచే అర్థవంతమైన ఆవిష్కరణలపై క్రాంప్టన్ దృష్టికినిదర్శనం" అని అన్నారు.

## వినాయక చవితి సందర్భంగా పెరిగిన 46 శాతం ప్రయాణాలు పెరిగాయని ప్రకటించిన రెడ్ బస్

**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రపంచంలోనే అతిపెద్ద ఆన్‌లైన్ బస్ టికెటింగ్ ప్లాట్‌ఫామ్ రెడ్ బస్ ప్రతీ ఈ వినాయక చవితికి ప్రజల ప్రయాణాలు 46 శాతం పెరిగాయని ప్రకటించింది. విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం ప్రాంతాలకు ఎక్కువగా ప్రయాణాలు కొనసాగాయి. మరోవైపు హైదరాబాద్, బెంగళూరు నగరాలు ఎక్కువమంది ఎంచుకున్న డెస్టినేషన్ గా మారాయని రెడ్ బస్ ప్రాంతీయ ప్రతినిధి చెప్పారు. గత ఏడాది వినాయక చవితికి, ఈ 2025లో వచ్చిన వినాయక చవితిని కాలాన్ని పోల్చి చూస్తే, రెడ్‌బస్ ప్లాట్‌ఫామ్‌లోని ఈ డేటా వెల్లడైందన్నారు. అంతేకాకుండా ఏపీ నుంచి పండుగ ప్రయాణంలో ఎక్కువగా యువత ప్రయాణించారని, మొత్తం డిమాండ్‌లో 21 నుండి 35 సంవత్సరాల వయస్సు గలవారు 55 శాతం ఉన్నారన్నారు. ఇందులో పురుషులు 65 శాతం ఉండగా, మహిళలు 35 శాతం గా ఉన్నారన్నారు. ఏపీ నుంచి ప్రయాణికులు అన్నిరకాల బస్సుల్ని ఎక్కేందుకు ఆసక్తి చూపించినట్లు రిపోర్ట్ వెల్లడించిందన్నారు. ఏసి బస్సుల్ని 61 శాతం మంది, నాన్ ఏసీ బస్సుల్ని 39 శాతం మంది ఎంచుకున్నారన్నారు. బస్సు రకాల్లో, స్లీపర్ బస్సుల్ని 57 శాతం మంది ప్రయాణికులు,, సీటర్ బస్సుల్ని 43 శాతం మంది ప్రయాణికులు ఎంచుకున్నారన్నారు. పండుగ సమయంలో ప్రయాణికులు ఎక్కువ దూరానికి స్లీపర్ బస్సులు, తక్కువ దూరానికి సీటర్ బస్సుల్ని ఎంచుకుంటున్నారని సందర్భంగా మనకు అర్థం అవుతుందన్నారు. మరోవైపు ప్రైవేట్ ఆపరేటర్లు 79 శాతం మంది ప్రయాణీకులను తీసుకువెళుతుండగా, ఆర్టీసీ బస్సులు 21 శాతం వాటాను కలిగి ఉన్నాయని, ఇది పండుగ ప్రయాణంలో ప్రభుత్వ, ప్రైవేట్ నెట్ వర్క్ ల ప్రాముఖ్యతను చాటిచెప్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఎక్కువగా విజయవాడ-హైదరాబాద్, తిరుపతి-బెంగళూరు, తిరుపతి- హైదరాబాద్, విశాఖపట్నం-హైదరాబాద్, నెల్లూరు-బెంగళూరు ప్రాంతాలకు ఈ వినాయక చవితి పండుగ రోజులలో ప్రయాణాలు ఎక్కువ జరిగాయని చెప్పారు.

## ముద్దినేని చంద్రావు ఆధ్వర్యంలో మండలి శత జయంతి వేడుకలు

**నాగాయలంక ఆగస్టు 27 మేజర్ న్యూస్ :** వెంకట కృష్ణారావు, శత జయంతి వేడుకల్లో భాగంగా కృష్ణారావు విగ్రహానికి మాజీ బ్యాంక్ చైర్మన్ ముద్దినేని చంద్రావు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో భాగంగా భావదేవరపల్లి సర్పంచ్ మండలి, రేమాల.బాబురావు, చైర్మన్ బండ్రెడ్డి.నాగ మల్లికార్జున రావు,తాడేపల్లి పాపారావు. బర్రెంకుల పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాసరావు బండ్రెడ్డి మల్లికార్జున్,బండ్రెడ్డి హరి గుడివాక శివరావు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గుడివాక శివాజీ,తలశిల. స్వర్ణలత,కూటమి నాయకులు మండలి అభిమానులు పాల్గొనివర్షాన్నిసైతం ,లెక్కచేయకుండా జయప్రదం చేశారు.

## గణపతి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సీఐ



**నందిగామ, ఆగస్టు 28, మేజర్ న్యూస్:** పట్టణంలో గణపతి నిమజ్జన ఏర్పాట్లను సీఐ వై వి ఎల్ నాయుడు, మున్సిపల్ ఏఈ ఫణి శ్రీనివాస గురువారం పరిశీలించారు. నిమజ్జన ప్రదేశంలో బారికేడ్లు, లైటింగ్, డ్రైనేజ్, రవాణా సౌకర్యాలను సమీక్షించారు. ప్రజలు శాంతి భద్రతల మధ్య ఉత్సవాలు జరుపుకోవాలని, అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం దాములూరు వరద నీటి ప్రభావాన్ని పరిశీలించి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఎస్బిఐ కార్డ్, ఫ్లిప్‌కార్ట్ భాగస్వామ్యం



**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో అతిపెద్ద ప్యూర్ ప్లే క్రెడిట్ కార్డ్ జారీదారు అయిన ఎస్బిఐ కార్డ్, భారతదేశపు స్వదేశీ ఈ కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్ సంయుక్తంగా 'ఫ్లిప్‌కార్ట్ ఎస్బిఐ క్రెడిట్ కార్డ్'ను విడుదల చేసినట్లు ప్రకటించాయి. ఈ ప్రత్యేకమైన కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్ ను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) చైర్మన్ చల్లా శ్రీనివాసులు సెట్టి, ఎస్బిఐ మేనేజింగ్ డైరెక్టర్ అశ్విని కుమార్ తివారీ సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్బిఐ కార్డ్ డైరెక్టర్ సలీలా పాండే, ఫ్లిప్‌కార్ట్ ఆఫీసర్ కళ్యాణ్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఫ్లిప్‌కార్ట్ ఎస్బిఐ కార్డ్, ప్రత్యేకంగా తీర్చిదిద్దిన క్యాష్‌బ్యాక్ ప్రయోజనాలతో జాగ్రత్తగా రూపొందించబడింద న్నారు. వివేకవంతులైన కస్టమర్లు తమ కొనుగోళ్లలో ఎక్కువ భాగంపై బహుమతితో కూడిన షాపింగ్ అనుభవాన్ని దీని ద్వారా పొందగలరని, ఈ ఆవిష్కరణ ఎస్బిఐ కార్డ్, ఫ్లిప్‌కార్ట్ కొనుగోలుదారులకు ఎక్కువ విలువ, సౌలభ్యం, అధికారిక క్రెడిట్ యాక్సెస్‌ను అందించడంలో వారి మొత్తం షాపింగ్ ప్రయాణాన్ని మెరుగుపరిచేందుకు కొనసాగుతున్న ప్రయత్నాలను ప్రతిబింబిస్తుందన్నారు. ఎస్బిఐ కార్డ్ వెబ్‌సైట్ ఎస్బిఐ కార్డ్ డాట్ కామ్ ని సందర్శించడం ద్వారా వినియోగదారులు ఫ్లిప్‌కార్ట్ యాప్, ఎస్బిఐ కార్డ్ స్ప్రింట్ ద్వారా డిజిటల్‌గా క్రెడిట్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు అని చెప్పారు. ఫ్లిప్‌కార్ట్ ఎస్బిఐ కార్డ్‌తో, వినియోగదారులు మింత్రాలో చేసే ఖర్చులపై 7.5 శాతం క్యాష్‌బ్యాక్, ఫ్లిప్‌కార్ట్, షాప్సీ, క్లియర్ ట్రిప్ లో చేసే ఖర్చులపై 5 శాతం క్యాష్‌బ్యాక్ పొందవచ్చునని, మొబైల్స్, ఎలక్ట్రానిక్స్, కిరాణా, ఫ్యాషన్, ఫర్నిచర్, ఉపకరణాలు, గృహోపకరణాలు, ప్రయాణ బుకింగ్‌లు, మరిన్నింటితో సహా ఫ్లిప్‌కార్ట్ అంతటా విస్తృత శ్రేణి ఉత్పత్తులు, సేవలలో కొనుగోళ్లు చేయడానికి వినియోగదారులు రివార్డింగ్ విలువ ప్రతిపాదనను ఉపయోగించుకోవచ్చు అని చెప్పారు. అంతేకాకుండా, జొమాటో, ఉబెర్, నెట్ మెడ్స్, పివిఆర్ వంటి ఎంపిక చేసిన బ్రాండ్‌లపై 4 శాతం క్యాష్‌బ్యాక్, అర్హత ఉన్న అన్ని ఇతర ఖర్చులపై 1 శాతం అపరిమిత క్యాష్‌బ్యాక్ పొందవచ్చు అన్నారు.

## శామ్‌సంగ్ కార్యాలయాల్లో కిడ్స్ డే సందడి



**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో అతిపెద్ద వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, శామ్‌సంగ్ కిడ్స్ డే ఎట్ శామ్‌సంగ్-2025'ను నిర్వహించింది. ఉద్యోగులు, వారి పిల్లలు, జీవిత భాగస్వాములను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన ఈ ప్రత్యేక వేడుక, శామ్‌సంగ్ కుటుంబంలో భాగమైనందుకు వారు గర్వంగా ఫీలయ్యేలా చేసింది. గురుగ్రామ్‌లోని శామ్‌సంగ్ కార్పొరేట్ కార్యాలయంలో ఈ రోజంతా నిర్వహించబడిన కార్యక్రమం, కుటుంబాలకు చిరస్థాయిగా నిలిచే జ్ఞాపకాలను అందించడమే కాక, తదుపరి తరాన్ని కలలు కనడానికి, ఆవిష్కరించడానికి, సాంకేతికతను అన్వేషించడానికి స్ఫూర్తినిచ్చేలా రూపుదిద్దుకుంది. ఈ ఏడాది వేడుక శామ్‌సంగ్ కుటుంబ బంధాలను బలోపేతం చేయడమే కాక, తదుపరి తరాన్ని సృష్టికర్తలు, ఆలోచనాపరులు, ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దడానికి చేస్తున్న నిరంతర కృషికి ప్రతిబింబంగా నిలిచిందని శామ్‌సంగ్ ఇండియా పీపుల్ టీమ్ హెడ్ రిషబ్ నాగ్‌పాల్ పేర్కొన్నారు.

## దేశవ్యాప్తంగా సరఫరా చైన్ కార్యకలాపాలను మరింతగా విస్తరించిన ఫ్లిప్‌కార్ట్



**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశపు స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, ఈరోజు దాని ప్రధాన పండుగ కార్యక్రమం ది బిగ్ బిలియన్ డేస్‌కు ముందు భారతదేశవ్యాప్తంగా సరఫరా చైన్ మౌలిక సదుపాయాల యొక్క ప్రధాన విస్తరణ కార్యక్రమంను గురించి వెల్లడించింది. ఉత్తరప్రదేశ్ (వారణాసి, ఆగ్రా, ఘజియాబాద్), బీహార్ (పాట్నా), హర్యానా (మనేసర్),, త్రిపుర (అగర్తల) వంటి కీలక రాష్ట్రాలలో కొత్త ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు (ఎఫ్ సి లు), తుది మైలు హబ్‌లను జోడించడంతో, ఫ్లిప్‌కార్ట్ తమ ప్రాంతీయ కార్యకలాపాలను మరింతగా విస్తరిస్తున్నట్టు ఫ్లిప్కార్ట్ సరఫరా చైన్ విభాగ హెడ్ హేమంత్ బద్రి తెలిపారు. వేగవంతమైన పండుగ డెలివరీలను అనుమతిస్తుంది, వేలాది ఉద్యోగాలను సృష్టిస్తోంది, అదే సమయంలో భారతదేశంలో త్వరిత వాణిజ్యం యొక్క వేగవంతమైన వృద్ధికి తోడ్పడుతుందన్నారు. ఈ సంవత్సరం విస్తరణ 35 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది, దేశవ్యాప్తంగా 21,000 కి పైగా పిన్‌కోడ్‌లను కవర్ చేస్తుంది. పెద్ద, మధ్య తరహా, కిరాణాతో సహా అందరికీ సౌకర్యాలు ఫ్లిప్కార్ట్ అందజేస్తుందన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన వారణాసి కేంద్రం 2.0 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి వుంది, 3600 ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుందన్నారు. కొత్తగా అందుబాటులోకి వచ్చిన పాట్నా ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్, 4.5 లక్షల చదరపు అడుగుల సౌకర్యం, 1,000 కంటే ఎక్కువ పిన్‌కోడ్‌లకు సేవలు అందిస్తుందని 1,100 కంటే ఎక్కువ ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను సృష్టించనుందన్నారు. ఫ్లిప్‌కార్ట్ ఇప్పుడు మనేసర్‌లోని ప్రాంతీయ పంపిణీ కేంద్రం (ఆర్ డి సి)లో పనిచేస్తోందని, ఇది భారతదేశంలోని అతిపెద్ద అత్యాధునిక సౌకర్యాలలో ఒకటి. 140 ఎకరాలలో విస్తరించి ఉన్న ఈ ఆర్ డీ సీ 10,000 కంటే ఎక్కువ ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను సృష్టిస్తుంది, ఇది స్థానిక ఉపాధికి గణనీయంగా దోహదపడుతుంది. ఈ కేంద్రం పార్శిల్ వస్తువులు, వైట్ గూడ్స్, ఫర్నిచర్ వంటి విస్తృత శ్రేణి ఉత్పత్తులను అందిస్తుందని చెప్పారు.

## ముక్కలుశివ ఆధ్వర్యంలో మండలి శత జయంతి వేడుకలు



**నాగాయలంక మేజర్ న్యూస్ :** వెంకట కృష్ణారావు, శత జయంతి వేడుకల్లో భాగంగా కృష్ణారావు విగ్రహానికి మాజీ మార్కెటింగ్ యాడ్ చైర్మన్ ఎం పి టి సి సభ్యులు కొక్కిలిగడ్డ శివానంద రావు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించితిరి.కార్యక్రమంలో భాగంగా భావదేవరపల్లి సర్పంచ్ మండలి, రేమాల బాబురావు, చైర్మన్ బండ్రెడ్డి.నాగ మల్లికార్జున రావు,తాడేపల్లి పాపారావు. బర్రెంకుల పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాసరావు బండ్రెడ్డి మల్లికార్జున్, బండ్రెడ్డి హరి గుడివాక శివరావు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గుడివాక శివాజీ,తలశిల.స్వర్ణలత,కూటమి నాయకులు మండలి అభిమానులు పాల్గొని వర్షాన్నిసైతం ,లెక్కచేయకుండా జయప్రదం చేసితిరి.

# వినాయక చవితి వేడుకల్లో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. వినాయక పూజా కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలసి పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ.. తాడేపల్లి విజయవాడ క్లబ్ రోడ్డులోని రివర్‌బ్రీజ్ అపార్టుమెంట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక చవితి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ... ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరిసేలా.. అన్ని విఘ్నాలు తొలగి జిల్లా, రాష్ట్రం, దేశం సమగ్ర అభివృద్ధి చెందేలా ఆ ఆది దేవుని ఆశీస్సులు ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, ఏవో ఎ.శ్రీనివాస్‌రెడ్డి, రివర్ బ్రీజ్ అపార్టుమెంట్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మల్నీడి మధుబాబు, ఎ.సూర్యనారాయణ, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జన శోభాయాత్ర ఊరేగింపులు జరుపుకోవాలి





**పెడన మేజర్ న్యూస్ :** వినాయక చవితి సందర్భంగా వినాయకుని నిమజ్జన ఊరేగింపు శోభాయాత్ర కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకునేలా మండపాల నిర్వహణ కమిటీలు బాధ్యత వహించాలని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ కమిటీ సభ్యులకు సూచనలు చేశారు. ఈ మేరకు పట్టణంలో గల 6,9 వార్డులలో ఉన్న పలు వినాయక చవితి మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు పగటిపూట భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని చెబుతూ చీకటి పరేవరకు ఉండవద్దని సూచించారు. అంతేగాక కాలువల వద్దకు చిన్నారులను అనుమతించవద్దని చెబుతూ ఊరేగింపు శోభయాత్రలో రెండు మైకు గొట్టాలు మాత్రమే ఉండాలని చెబుతూ ఆ యొక్క గొట్టాలలో నిర్వహించే పాటలు భక్తి పరమైనవిగా ఉండాలే గాని ఇతర కుల మతాల రాజకీయ పార్టీలకు సంబంధించినవి ఉండకూడదని హెచ్చరించారు. అన్న సమారాధన కార్యక్రమం అయిన వెంటనే నిమజ్జనానికి బయలుదేరాలని తెలిపారు. నిమజ్జనం అయ్యేంతవరకు మండపాల వద్ద రాత్రి వేళల్లో కమిటీ వారే గస్తీ గా ఉండాలని సూచించారు. మండపాల వద్ద విగ్రహాల వద్ద దీపారాధన, విద్యుత్తుకు సంబంధించిన ఏర్పాట్లు ఎప్పటికీ పర్యవేక్షించాలి అన్నారు. మండపాల వద్దగానే ఊరేగింపుల వద్ద గాని ఏటువంటి ఆవంచని ఆ సంఘటనలు జరగకుండా కమిటీ వారే బాధ్యత వహించాలని తెలిపారు. ఏమైనా సంఘటనలు జరిగితే కమిటీ వారే పూర్తి బాధ్యతలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి చప్పిడి రాజా,ఇంటలిజెన్స్ సీఐ, సిఐ కే నాగేంద్ర ప్రసాద్, ఎస్సై సత్యనారాయణ, ట్రైన్ ఎస్ఐ నాగరాజు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం



**పామర్రు మేజర్ న్యూస్:** పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ మట్టి గణపతిని పూజిద్దాం... పర్యావరణాన్ని కాపాడుకుందాం అంటూ పిలుపునిచ్చారు. ఈ పిలుపుమేరకు స్థానిక మణికంఠ ట్రేడర్స్ యజమాని స్వర్ణ శివనాగేశ్వరరావు స్పందించి మట్టి గణపతి విగ్రహాలను తయారు చేయించారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా పామర్రు సెంటర్‌లోని నాలుగు రోడ్ల కూడలి వద్ద నరేష్ ఆధ్వర్యంలో వీటిని ఉచితంగా పంపిణీ చేశారు. పర్యావరణానికి హాని కలిగించకుండా ఉండేవిధంగా మట్టి వినాయకుని విగ్రహాలను తయారు చేయించి ప్రజలకు ఉచితంగా తాడిశెట్టి నరేష్ చేతుల మీదుగా పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా శివ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివిసీమలో అత్యంత భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పూజాకార్యక్రమాలు







**నాగాయలంక ఆగస్టు 28 మేజర్ న్యూస్ :** తీర ప్రాంతమైన దివిసీమ నాగాయలంక గ్రామములో వినాయక చవితి పర్వదిన కార్యక్రమాలు అత్యంత వై భోగము గా తీర ప్రాంత ప్రజలు వారికి కావలసి నటు వంటి పూజా ద్రవ్యములు మట్టి వినాయక ప్రతిమలు,తామర పుష్పములు,సుగంధ,పరిమళ ద్రవ్యాలు,పాళీలు,అరటి పండ్లు,పత్రిక కార్యక్రమానికి కావలసి,మొక్కజొన్న కంకులు నారింజ బత్తాయి అరటి పండ్లు తీరప్రాంత 22 గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తి భావనతో పాడి పంటలు సమృద్ధిగా పండ వలె నని,విఘ్నాలు లేకుండా తొలగించమని,వారి యొక్క దూర ప్రాంతాలలో బ్రతుకుతెరువు ఉద్యోగరీత్యా,నివాసించు, కుమారులు, కుమార్తెలతో కలిసి మండల కేంద్రమైన నాగాయలంకలో తీసుకొని పరిమళ పుష్పములు, వారి ఇంటి ఆవరణలో విఘ్నాలు లేకుండా బాధలు తీర్చమని, భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహిం చితిరి.నాగాయలంక గ్రామంలో 68వ శ్రీ ప్రసన్న గణపతి నవరాత్రి పందిరిలో గ్రామ పెద్దలు, చిట్టా వారి వంశ స్థూల ఆధ్వర్యములో వినాయకుడిని గుడి వద్ద ఏర్పాటుచేసిన వినాయకుడి ప్రతిమకు అవనిగడ్డ డి.ఎస్.పి టి.విద్య శ్రీ, సర్కిల్ ఇన్స్పెక్టర్, జి.యువకుమార్.సబ్ ఇన్స్పెక్టర్,కలిదిండి రాజేష్, విచ్చేసి స్వామివారిని, దర్శించుకుని పూజా కార్యక్రమాలు వీక్షించితిరి. అనంతరము గ్రామంలోని భక్తులందరిని, మత సామరస్యాలు లేకుండా, సేవా భావము తోను, ప్రశాంతమైన వాతావరణంలో గణేశుని ఉత్సవాలు నిర్వహించ వలెనని, ఎటువంటి అల్లర్లకు పాల్పడ రాదని పాల్పడిన వారిపై తక్షణం తగిన చర్య తీసుకునే దమని, సంబంధిత వినాయక ఉత్సవ కమిటీ పెద్దలు ముందుగా సమీప పోలీస్ డిపార్ట్మెంట్ వారిని సంప్రదించి నిమజ్జన జరుగు తేది తెలియజేసి, పర్మిషన్ పొంది ప్రదేశము తెలియ జేసి నను క్రిష్ణా నది వరద ప్రవాహము దృష్ట్యా వారికి ప్రాంతము తెలియ పరచడం జరుగునని. తెలియజేసినారు తెలియజేసి నిమజ్జన ప్రదేశం యొక్క వెళ్లి అక్కడ ఉన్న వసతులు గురించి సంబంధిత శాఖ అధికారులతో కలిసి తగిన సూచనలు చేశారు.

## మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ



**నాగాయలంక ఆగస్టు 27 మేజర్ న్యూస్ :** వినాయక చవితి పర్వదినం సందర్భంగా బీసీ చైర్మన్ బండ్రెడ్డి నాగ మల్లికార్జునరావు తన స్వగ్రామమైన టీ కొత్తపాలెం గ్రామంలో 300 గణపతి మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా మాజీ గ్రామపంచాయతీ టీ. కొత్తపాలెం మాజీ ప్రెసిడెంట్ మెండు. లక్ష్మణరావు, ముమ్మారెడ్డి సురేష్ పెద్దలు పాల్గొని పంపిణీ కార్యక్రమంలో జరిపించినారు.

## సంచారజాతి ప్రజల సమక్షంలో చవితి వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉంది



**పామర్రు మేజర్ న్యూస్:** వినాయక చవితి వేడుకలను సంచార జాతికి చెందిన నిరుపేద ప్రజల సమక్షంలో జరుపుకోవటం సంతోషకరం గా ఉందని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు పేర్కొన్నారు. పామర్రులోని గుడివాడ రోడ్ సమీపంలో నివాసం ఉంటున్న సంచార జాతి ప్రజలను సురేష్ బాబు కలసి వారి సమక్షంలో చవితి వేడుకలను జరుపుకున్నారు. ఆ కుటుంబాలతో మమేకమై వారి యోగక్షేమాలు, జీవన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారితో కలిసి అల్పాహారం చేస్తూ కుటుంబ పరిస్థితులు, పిల్లల చదువుల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వినాయక చవితి సందర్భంగా వారికి లడ్డు ప్రసాదాలను, ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ వర్షాల కారణంగా ఉండడానికి సరైన వసతి లేక డేరాలలో పిల్లలతో సంచారజాతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంచార జాతి ప్రజలు నివాసం ఉంటున్న ప్రాంతాలకు చెందిన చుట్టుపక్కల ప్రజలు వంతుల వారీగా వారిని ఆదరించి వారికి తోచిన విధంగా చేయూతనివ్వాలని కోరారు. చవితి వేడుకలను నిరుపేద కుటుంబాల సమక్షంలో జరుపుకోవడం అత్యంత మానసిక ఆనందం, సంతృప్తిని కలిగించిందని ఈ సందర్భంగా సురేష్ బాబు తెలిపారు. వారి కుటుంబ పరిస్థితులు మెరుగయ్యేలా, పిల్లలకు మంచి విద్య అందేలా తన వంతు కృషి చేయనున్నట్లు సురేష్ బాబు స్పష్టం చేశారు.

## వృద్ధులకు రేషన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రమేష్



**పామర్రు మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దే రేషన్ పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చాట్ల రమేష్ పాల్గొన్నారు. పామర్రు టౌన్ చాట్లవానిపురంలో గురువారం ఆయన స్థానిక డీలర్ తో కలిసి వృద్ధులు, వికలాంగులకు రేషన్ పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొని సక్రమంగా అందరికీ అందే విధంగా సూచనలు అందించారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, మైలవరం, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో

ఫోన్ : 9642 980 999